ఆంధ్రభూమి వినోదవాఙ్మయసంపుట

ఆదివారం 1-9-1963

సీరియల్ నవల:

చిగురించిన ... పిలుపులు

(క్రిందటివారంతరువాయి)

9

భోజనాలు లేచి తన ఇంటికి వెళ్ళిపోగానే మధు కూడా తాలూకృత్యాలు తీర్చుకొని ఆ చీకట్లో ఇంట్లోంచిబయటకు వచ్చేశాడు డిపోకు వెళ్ళి ఒంట్లో కులాసాగా లేదని రెండు రోజులు సెలవు పెట్టేశాడు హోటల్‌లో టిఫిన్ చేసి ఎనిమిది గంటలకల్లా విద్యానగర్ చేరుకొని రఘు ఇంటికి వెళ్ళాడు

"ఏం మధూ—ఇవాళ డ్యూటీ లేదా ప్రొద్దున్నే వచ్చావ్?" అన్నాడు రఘు

"మనస్సేం బాగుండలేదు రఘూ! — కాలుగురోజులు సెలవుపెట్టాను "

'ఏమిటి కథ—ప్రేమలో పడ్డావేమిటి? నవ్వుతూ అన్నాడు రఘు

'పడకుండానే ప్రమాదంవచ్చిపడింది అవునుగాని రఘూ ముందు ఇక్కడ ఎక్కడైనా యిల్లు ఇప్పించు '

'ఏమిటి అంత అర్జంటు ?'

"అదంతా తర్వాత చెప్తాలే నీ ఎరుకలో ఏదైనా ఖాళీలున్నాయా ?"

'మొన్నటే మా పక్క పోర్షన్ ఖాళీ అయింది మధూ—రెండు గదులూ చిన్న పిట్టల్లు చూస్తావా?'

'ఎంతలో ఉంది కిరాయి?'

'ఇక్కడ కూడా మండిపోతున్నాయోయ్—కిరాయిలు వలభై అయిదు చెప్తున్నారు లైటూ — నీళ్ళూ కలుపుకుంటే లే !'

'సరే—ఏం చేస్తాం, తప్పదుగా వద చూద్దాం అన్నాడు మధు రఘు

కాళంతేలుకోసం వనిమనిషిని పక్కనందులో ఉంటున్న ఇంటియజమానిదగ్గరకు పంపాడు ఈలోగా రఘుభార్య సీత ఇద్దరికీ కాఫీ తెచ్చి యిచ్చింది

'సీతా — మధు ఇక్కడనే భోజనం చేస్తాడు '

'ఎందుకోయ్ — అనవసరంగా ' అన్నాడు మధు

'అనవసరమేమిటండోయ్ — అదంతా కుదరదు ఇవాళ మాయింట్లో భోజనం చేయాల్సిందే' అంది సీత

'వినవా, ఆర్డర్ ! అంతే ఇక తిరుగు లేదు ' అన్నాడు రఘు సీత నవ్వుకుంటూ లోపలకు వెళ్ళిపోయింది

వనిమనిషి కాళంతేలుకు తీసుకువచ్చి రఘుచేతికి యిచ్చింది కాఫీ తాగిన తర్వాత రఘు పక్కభాగం తిరిగాడు

రెండూ పెద్దగదులే! వంటగది చిన్నదైనా సౌకర్యంగా ఉంది పెద్ద పెద్ద కిటికీలు, ఇంటి ముందు—వెనుకా కూడా పూలమొక్కలు కోట్లనులు ముచ్చటగా ఉన్నాయి స్వచ్ఛమైన గాలి, వెలుతురుకు కొదువలేదు

'బాగుందోయ్ రఘూ! ఇవ్వాళే అడ్వాన్సు యిచ్చేస్తాను

'నెల మధ్యలో అవస్థపడతావేమో—ఆలోచించు ఒక నెల కిరాయి అడ్వాన్సు యివ్వాలి

"మరేం ఫర్వాలేదులే! అన్నట్టు నీకు చెప్పడం మరిచాను శంకర్స్ చిక్కీ హాళు ధర్మయుగ్ కాళ్ళూనాబొమ్మలకు చెక్కులు పంపించారు "

"వెరీ గుడ్! ఎంత పంపారేమిటి?

"వాళ్ళొక వైపై పిళ్ళొక నలభై అయిదు "

"బాగుంది — మరి అవౌంటే అయితే ఇంకేం శుభం—అడ్వాన్సుయిచ్చి ఇవ్వాళ్ళే రేపో వచ్చి ప్రవేశించు" అన్నాడు రఘు

కథలు వ్రాస్తుంటే మాధవి అరి — ఓపారి నిన్ను అడిగాను జ్ఞాపకముంది సిగరెట్ ముట్టిస్తూ అడిగాడు మధు

'అవును—మీ ఇంటికి వచ్చినప్పుడు అడిగినట్టున్నాన్ ఏం తలిసిందా, ఆమెవరో?

'ఆమె నీ కథలు చదివిందట — కథా సాహిత్యంలో నీవో విశిష్టతగడించుకున్నావని పొగడేసిందోయ్

మొత్తానికి అసాధ్యుడిలా ఉన్నావే ఆమెతో ఎలా పరిచయం కలిగింది? కుతూహలంగా ప్రశ్నించాడు రఘు

మధు బస్సులో తనకు పన్నీటి జల్లు' కథ దొరకటం తర్వాత ఆమెకి తనకి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగడం అంతా వివరించాడు

'తనకు ఎవరితోనూ కలవడం ఇష్టం లేదనీ ఏకాంతంగా ఉండటమే తనకు చాలా సంతోషమని వ్రాసింది ఆమె సొంత భావాలకూ ఆమె కథలలో వెలువరించే భావాలకూ పొంతన కనిపించడం లేదు '

కథలనుబట్టి రచయిత ఇలా ఉంటాడనీ రచనల్లోవన్నీ రచయిత భావాలే ననీ అనుకోడం పొరపాటు మధూ!

అది అత్యవంచన కాదంటావా? అయితే మీ రచయితలంతా ఇంతేనా ?"

ఆశ్చర్యంగా అడిగాడు మధు

'అని నేనన్నానా! రచనలలో ప్రతిఫలించేది అంతా ఆ రచయిత అనుభవం అనుకుంటే ఎట్లా ? కాను చూచిన ఇతరుల అనుభవాలనీ తాను విన్న ఇతరుల కష్టాన్నీ తాను వసిగట్టిన ఇతరుల వ్యక్తిత్వాన్నీ కూడా చితికి సాడు రచయిత తనలో ఉన్నలోపాలు తనకు తెలిసినవా సాహిత్యపరంగా చెప్పేటప్పుడు ఆదర్శమైనవీ ఆచరణీయమైనవే చెప్పి సమాజాన్ని జాగృతపరచడం అవసరం అందుకే విశ్వశ్రేయఃకావ్యం అన్నారు

ఇంతలో సీత గదిలోకివచ్చి 'ఇవ్వాళ్ళ మీకు కాలేజీ ఉన్నదండోయ్ — లెక్చర్ ఇక్కడే దంచేస్తే ఎట్లా ?' అంది నవ్వుతూ

వడ్డించు సీతా లేవోయ్ మధూ!' అన్నాడు రఘు

మధు తనకు వచ్చినరెండు చెక్కులను ఆలిడ్స్‌లో కమిషన్ కొటా మార్చుకున్నాడు ఏం చేయడానికీ తోచలేదు ఇంటికి పోవడానికి మనస్కరించలేదు ఆ సమయంలో సాధారణంగా ఇళ్ళల్లో మొగవాళ్ళు ఉండకపోయినా ఆడవాళ్ళు తన విషయమీద గుసగుసలాడుకుంటారని భయపడ్డాడు మధు 'రఘుతో గడుపు దామన్నా అతను అయిదు అవుతేగాని కాలేజీనుంచి ఇంటికి రాడు అందాకా గడపడం ఎట్లా? గోపి రాత్రి ఇంటికి రానేలేదు తోడాకాడికి కాళంచెవి యిచ్చి వచ్చాడు తను ప్రొదునైనా గోపి ఇంటికి వెళ్ళాడో లేదో?' అని ఆలోచిస్తూ నడుస్తున్నాడు సాగర్ టాకీస్ దగ్గరకు వచ్చేటప్పటికి, ఆ రోజే స్యూట్నీతో ప్రారంభం కానున్న క్రొత్త పిక్చర్ బొమ్మలు కనిపించాయి

'స్యూట్నీకి వెడితే కాలక్షేపం అయిపోతుంది కాని ఇంకా చాలా టైం వుంది ఈలోగా పోస్టాఫీసుకు వెళ్ళి ఉత్తరాలు వ్రాస్తే 'అనుకుంటూ మధు వెనక్కు తిరిగాడు

జనరల్ పోస్టాఫీసులో కొన్ని ఇన్‌లాండ్ కవర్లు తీసుకొని శంకర్స్ చిక్కీకి ధర్మయుగ్‌కు వాళ్ళు పంపిన చెక్కులు అందినట్టువ్రాస్తూ కాను ఇట్టు మారుస్తున్నట్టు ఇళముందునుంచి వాళ్ళు ఉత్తరాలు ఏ అడ్రసుకు పంపాల్సిందీ వ్రాశాడు నరోజుకు వ్యక్తిగతవారికికూడా క్రొత్త అడ్రసు తెలియజేస్తూ వ్రాశాడు

మాధవికికూడా ఇప్పుడే వ్రాసేస్తే " అనుకుంటూ వేగిరంతింగాడు ఇంతలో గోపి అక్కడకు వచ్చి "ఏం బావా ఇక్కడున్నావేం డ్యూటీకి పోయావనుకున్నాను " అన్నాడు

'వెలవు పెట్టాను గోపీ! నీవుకూడా ఇలా వచ్చావేం?— కాలేజీకి వెళ్ళలా?'

'మధ్యాహ్నం ఇంపార్టెంటు సబ్జెక్టు ఏం లేవు స్యూట్నీకి వెడదామని బయలుదేరా! ఇక్కడబావా వచ్చేటప్పటికి జాపకం వచ్చింది — నాన్నకు ఉత్తరం వ్రాయాలి కదా అని ఉండు ఒక కార్డు తీసుకొనివస్తా ' నంటూ వెళ్ళాడు గోపి

మాధవికి రేపు రాయెట్టులే అనుకున్నాడు మధు

గోపి కార్డు తీసుకువచ్చి వ్రాసి డబ్బాలోపేశాడు

ఏం బావా నీవుకూడా రాదూడూ నీమాకు

పోదాం పద '

ఇద్దరూ బైటకు వచ్చారు

"ఇంకా టైముంది బావా ఏమైనా టిఫిన్ చేసి వెడదాం' అన్నాడు గోపి వసంత విహార్ వద్ద రోడ్డుకాస్ చేయడానికి ప్రయత్నిస్తూ

ఇద్దరూ హోటల్లోకి వెళ్ళారు

ఏంబావా నిన్న నేను వెళ్ళాక చాలా గొడవైందటగా ఎవరా వచ్చి వాలిడ?"

"ఎవరు చెప్పారు—శోభారాణా?"

"ఉహూ క్రింటవాళ్లు చెప్పారు లే"

"చెప్పింది నిజ్జానువుగా — ఏమనుకున్నావ్?

"ఏమకుకుంటానూ మాబావ చాలా ఘనుడని సంతోషించాను" నవ్వుతూ అన్నాడు గోపి

"గోపీ!" మధు స్వరంలో కోపం ధ్వనించింది

వర్కర్ తెచ్చిపెట్టిన ప్లేటు అందుకుంటూ— అవసరంగా అల్లరిపెట్టింది గోపి ఇక బాబాఇంట్లో ఉండ బుద్ధి కావడంలా ప్రొద్దున విద్యానగర్ లో ఒక యిబ్బుచూశా మన రఘు ప్రక్క భాగమే చాలా బాగుంది సాయంత్రమో రేపో వెళ్ళి అడ్వాన్సు యిద్దామనుకుంటున్నా" అన్నాడు మధు

"ఎంతేమిటి కిరాయి "

"నలభై అయిదు నీ పొంతుపది

"సారె అదంతాజాంతానై బావా! మా బావన్నగారేం చెప్పారో తెలుసా?"

"ఏం—ఏమన్నారు?"

"నమ్ము హాస్టిలో ఉండమనీ—మా ఇంటికి ఇంక వెళ్ళ వద్దనీ ఆజ్ఞాపించారు "

"ఎందుకనీ?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు మధు

ఏముంది—నా మీద పాట పెట్టేస్తున్నాడు ధర అయిదువేల చాలా వలుకుతున్నది అందుకనీ పరోజను చేసుకుంటే నయాపైసా కూడా ఇవ్వలేదు "

మధు—కనుక పోరు మూసుకునివడుండ మన్నాడు

"నిజంగా పరోజను నీకు చేస్తానని అప్పుడుచెప్పి ఇప్పుడిదేమిటీ మీబాన్న"

"అప్పటి అవసరం అటువంటిది హాస్టల్లో ఉంచితే చాలా డబ్బు అవుతుందని మీ ఇంట్లో ఉంచుకోమన్నాడు—పరోజను కోడల్ని చేసుకుంటానన్నాడు ఇప్పుడాఅవసరం లేదు అనుకున్నాడు "

"అయితే నీవు మీ నాన్న చెప్పినట్లు ఆడుతావన్నమాట "

"మరేం చేయను—నాన్న మాట వినకపోతే ఎట్లా?"

"అందుకని మీరు పరోజను అన్యాయం చెస్తారా?"

"మరేం కంగారుపడకు బావా! నేనంతా ప్లాను వేస్తున్నాలే—జలనిధులింకు గాక, కుల్లకైలము లేడు నుక్రుంగుగాక నేను పరోజను చేసుకోకుండా మానుతానా? ఇదుగో బావా నాన్నకు ఏమీ అనుమానం కలుగకుండా హాస్టల్లో చేరుతాను అంతే!"

నీవుకూడా ఉంటావుకదా అన్న ఆశతో విద్యానగరం ఇంటికి నలభై అయిదైనా పెడదామని ఒప్పుకున్నా గోపి అంత వేపేం ఇచ్చుకోగలను? అన్నాడు మధు

"నీ కెందుకుబావా నేనున్నాగా తీసుకో ఆ ఇల్లు నీవు అన్నట్టు ఆ పదీ నేనిస్తుంటాలే?"

ఇదరూ బిల్లు చెల్లించి బైటకువచ్చి సాగర్ టాకీస్ వైపు నడిచారు

* * *

పాయంత్రం ఆరుగంటలైంది సినిమా చూసి బైటకు వచ్చేప్పటికి శీతాకాలం పొద్దు కావడంవల్ల అప్పుడే చీకటిపట్టు వెలిగాయి

"నీవు ఇంటికి వెళ్ళు గోపి నేను విద్యానగర్ వెళ్ళి ఆ ఇంటికి అడ్వాన్సు యిచ్చి వస్తాను " అన్నాడుమధు

"రేపు ఇవ్వకూడదేమిటి బావా ఇప్పుడేం ముంచుకు పోయిందని చలి చూడు అప్పుడే ప్రారంభించింది

"ఫర్వాలేదులే నేను ఇవ్వాళే అడ్వాన్సు ఇస్తానని చెప్పాను వెళ్ళకపోతే బాగుండదు రేపు నేను వెళ్ళలోగా ఇంకెవరైనా వెళ్ళి అడ్వాన్సు యిస్తే!"

సరైతే వెళ్ళకా నేను ఇంటికి వెళ్లి బెడ్డింగ్ తీసుకొని హోస్టలుకు వెళ్ళిపోతా'

ఇవ్వాళ మంచిరోజట — డబ్బు కూడా కట్టేశా

రేపూ మంచిదేనట లేవోయ్ ఏకంగా రేపు నేను అట—నీవు యిట

(మిగతా 6వ పేజీలో)

రచన: సింగరాజు లింగమూర్తి

మనసు మైమరపించే నేపాల్ ప్రకృతి సౌందర్యం

పాట్నానుంచి ఖాట్మండుకు విమానంలో ఒక గంట ప్రయాణం దక్షిణం నుంచి లోయలోకి ప్రయాణం చేస్తుంటే మంచుతో దట్టంగా కప్పబడి ఆకాశాన్నంటుతున్న హిమాలయ శిఖరాలు కన్పిస్తాయి కొంత సమయం దాటగానే ఖాట్మండూ శివార్లలోని గౌచార్ విమానాశ్రయం రానేవస్తుంది కొలది క్షణాలలోనే నేపాల్ ప్రకృతి రామణీయకత కళ్ళకు కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది

సహజ సౌందర్యం

ఖాట్మండూ నగరంతో మీకు పరిచయం వుంటే అతిముఖ్యమైన స్థలాలను మీరు తృటిలో గుర్తించవచ్చు పవిత్రమైన బాగ్‌మతీనది హిందూ బౌద్ధ దేవాలయాలు 19వశాబ్దంలో ప్రాచీన వర్ధతిలో నిర్మించబడిన శ్వేతవర్ణ రాజభవనాలు నేపాలు ప్రభుత్వ కార్యదర్శి కార్యాలయంగల వెయ్యిగదులు సింఘాదర్బార్ మొదలైనవి కన్పిస్తాయి సుందర కళాఖండాలు వంటచేలు ఆ సుందర ప్రకృతి దృశ్యాలమధ్య ఈ విమానాశ్రయం

ఖాట్మండూసముద్రమట్టంపైన 1400 మీటర్ల ఎత్తు ఖాట్మండూ జనాభా 105 000 ఖాట్మండూచరిత్రలో క్రీస్తు నప్పటి నుంచీ ప్రపంచదృష్టి దానిపై బడింది

వైవిధ్యతతో కూడిన సౌందర్యం

నేపాలు వైశాల్యం 141 000 చదరపు మైళ్ళు అక్కడ మీకు వచ్చిన శీతోష్ణస్థితి వున్నది ఆ ప్రాంతం ఉష్ణమండలం నుంచి ఉప ఉష్ణమండలం ప్రాంతంవరకూ విస్తరించి వున్నది

హిమాలయాల దక్షిణ పాదులలో వున్నందున ఎత్తు, పల్లాలనుబట్టి శీతోష్ణస్థితి మారుతూ వుంటుంది టెరైలో వేసవి అయితే ఉత్తర ప్రాంతంలో శీతాకాలం పర్వత ప్రాంతాలలో వర్షాకాలం

విభిన్న శీతోష్ణస్థితుల ఫలితంగా వృక్ష సంపద దట్టంగా వుండడమో లేక విప్పచ్చ కావడమో సహజం అతి దట్టమైన అడవు లొకచోట మంచు పర్వతాలవరకూ విస్తరించివున్న ఎత్తైన వచ్చి కబయళ్ళు లోయలోని బంజరు భూములు—ఇదే నేపాల్

ఎవరెస్టు, కాంచనగంగా, లోట్సే మకాలూ ధవళగిరి మనాస్లు, అన్నపూర్ణ శిఖరాలు —అన్నపూర్ణ శిఖరం 26,504 అడుగులనుంచి ధవళగిరి శిఖరానికి 26 811 అడుగులు సూటిగా ఎగిరి ప్రయాణం చేస్తే 20 మైళ్ళు

నేపాల్ ది ప్రధానంగా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ మొత్తం భూమిలో పదవవ తు సేద్యంలో వున్నది వరి జొన్న గోధుమ మొక్కజొన్నలు జారీ జనుము పొగాకు, పంచదార చెరుకు ముఖ్యపంటలు మామిడి అరటితోటలు కూడా వున్నాయి పర్వత భూములలో వారింజ అపిల్ పళ్ళు మొదలైనవి పండుతాయి అతి మంచి వారింజలు దొరుకుతాయి

అటవీ సంపద, జల విద్యుచ్ఛక్తి సంపదలున్నాయి ఖనిజ సంపద కొలది అయినా అభివృద్ధికి అవకాశాలున్నాయి పిట్టన్నిటినిమించి తెలివైన కష్టపడి పనిచేసేప్రజలున్నారు నేపాలీలలో నెపార్లు ధమంగులు,గురుంగ్ లఖాస్, నెవీలు రాకూర్లులన్నవిభిన్న వర్గాలవారున్నారు నేపాలులోని రెండు వర్గాలవారు ప్రపంచ విఖ్యాతి పొందినవారు గూర్ఖాలు నెపాలు, గూర్ఖాలు జన్మతః యోధులు నేపాలు పర్వతారోహణకళలో సిద్ధహస్తులు వారి సహాయం లేకుండా హిమాలయ పర్వతారోహణ దళం ఏదీకూడా ముందుకు వెళ్ళలేదు

మతమంటే నేపాలీలకు విశేషాభిమానం బౌద్ధమతం, హిందూ మతాల సహజీవనం అక్కడ మీకు కన్పిస్తుంది ఉత్తరాన బౌద్ధమతం దక్షిణాన హిందూమతం పెచ్చుగా కన్పిస్తుంది గౌతమ బుద్ధుని జన్మస్థలమైన లుంబినీ నేపాలులోనే వున్నది హిందువులకు ఖాట్మండూలోని పశుపతినాథ దేవాలయం అతిముఖ్యమైనది

నేపాలీలు స్వాతంత్ర్య ప్రియులు వారెల్లప్పుడూ ఆనందంగా కళకళలాడుతూ వుంటారు ఎంతో మర్యాదస్తులు వారు చిరునవ్వుతో మిమ్ములను ఆహ్వానిస్తారు సంగీతం నృత్యంవారికి వెన్నతో పెట్టిన విద్యలు

సాంస్కృతికంగా నేపాలులవారనత్వం తక్కువదికాదు సహనశక్తివల్ల భిన్నత్వంలో ఏకత్వం సాధించబడింది జాతీయత పరిస్ఫుటంగా కనిపిస్తుంది నేపాలు యొక్క సాహిత్యం కళలు యితర వృత్తులు స్వజనాత్మకశక్తికినిదర్శనాలు

మార్పులు కిస్పంచకుండా మారుతూన్న యీ ప్రాచీనరాజ్యం స్వాతంత్ర్యానికి పెట్టనికోట, మహాంధ్ర ప్రభువు నాయకత్వం క్రింద నేపాల్ సాంఘిక ఆర్థికపురోభివృద్ధిని సాధిస్తూ భవిష్యత్ పట్ల విశ్వాసంతో పురోగమిస్తున్నది

"దేశమంటే మట్టి"

క్రొద్ది వారాల క్రితం 'ఆంధ్రభూమి' ఆదివారం సారస్వతానుబంధ వంచి కల్లూరి పెంచరవరరావుగారు శ్రీ వేం నరసి పోరెడ్డిగారు వ్రాసిన వ్యాసాలను చూచినప్పటినుండి వాకూ ఈ విషయంలో కొన్ని అభిప్రాయాలుండడం వల్ల ఈ వ్యాసం వ్రాస్తున్నాను

గురుజాడవారు గొప్ప కవి కావచ్చు వారిని మనము గౌరవించనవచ్చు అంత మాత్రముచేత వారి అభిప్రాయములను గూర్చి తరువాతి వారమగుటచే మనము కొంత ఆలోచించుటలోను యుక్తాయుక్తములు విమర్శించుటలోను తప్పు లేదనుకొందును ఒక కవి ఐనతరువాత ఎవరైనను పెక్కు విషయములపై

శిరోమణి

తెలకపల్లె విశ్వనాథ శర్మ

పెక్కు అభిప్రాయములు ప్రకటింతురు వానిలో అన్ని అందరికి నచ్చవచ్చును లేదా కొన్ని మాత్రమే కొందరికి మాత్రమే నచ్చవచ్చు ఏది ఏమైనను ఇట్టి విమర్శలవల్ల ఒక్క సత్ఫలితమున్నది మన భావములను మలచుకొనుట ఆలోచనలో కొంత బాగుపడుట తద్వారా మన తరువాతి వారికు సంస్కారవంతము లగుట

వారి అన్ని అభిప్రాయములమాట అటుంచి "దళమమంచేమట్టి కాదోయ్ దేశమంచేమనుషులోయ "అన్నవిషయమును గూర్చి యాలోచితము ఈ అభిప్రాయమును ఆంధ్ర ప్రజానీకము ఎంతో ఆదరించుచున్నది ఈ ఒక్క అభిప్రాయము కొరకే గురుజాడవారిని ఆంధ్రప్రజ తమ జాతీయకవిగా భావించుకొని మురియుచున్నది ఢిల్లీలో జరిగిన ప్రదర్శనోత్సవములో ఆంధ్ర శిబిరము తాము ప్రపంచమునకు సమర్పించిన క్రొత్త మాట్రోగా ఆ వాక్యమును ప్రకటించుకొన్నది ఈ అభిప్రాయము ఎంతవరకు సమంజసమో అలోచితము వినగానే ఈ వాక్యము ఒకగొప్ప ఉపనిషద్వాక్యమువలె ఎవరో ఒక క్రాంతదర్శి మానవజాతి అధ్వన వళాన్తు సమర్పించిన వాక్య ము వలె తోపించును ఇట్టి దానిని ఆపాతమధురమైన నినాదమందురు ఇట్టి ఆపాతమధురత్వము శుద్ధకవిత్వ శాస్త్రదృష్టిలో ఉత్తమకవిత్వ లక్ష్యము కాదు అది ఎంత గొప్ప అభిప్రాయమైనను సుభాషితము కావచ్చును కాని కవిత్వము కాజాలదు

కావ్యతత్త్వోపనిషత్పదేశలలో సర్వోత్తముడై నవమళకాలిలో విలసిల్లి ఈ నాటికిని సర్వ ప్రపంచములోను సర్వాధిక్యమును నిలుపుకొనుచున్న ఆచార్యత్రికి ఆనందవర్ధనుల వారు 'కాళిదాసు మున్నగువారు ఇద్దరు ముగ్గురో, నలుగురైదుగురో మహాకవులని గడించి పిలుగుదురు" అన్నారు అట్టి ప్రమాణములతో తూచెడు మన జాతి పట్టి నినాదములు చేయుట అంత బాగుండదు గురుజాడవారి వాక్యము వ్రాసి శతాబ్దులు తిరుగలేదు అప్పుడే ఈ వాక్యమునకు కాలదోషము పట్టినది ప్రస్తుతము దేశమంటే మనుషులు కాదు మట్టే మన హిమాలయ శిఖరాగ్రాలపైనున్న గంపెడుమట్టి కోసము వేలకొలది సైనికులను బలి యిచ్చినాము ఇంకను లక్షలకొలది బలి యిచ్చుటకు సిద్ధమైయుదుమా? ఇప్పుడు మట్టికోసం మనుషులను నెట్టుచున్నామా లేదా? మట్టిలేనిది మనిషి కన్పిస్తుంది ఒకదేశము రెండు అన్న తత్త్వము మూఢతము మట్టివలె మనుషులు వ్యక్తిత్వము మనుషులకుండగూడదు! దల్లాలామా ఉన్నాడు టిబెట్టు మట్టి లేకపోతే అయన అస్తిత్వమేది! అల్బీరియా మట్టి లేని ప్రదేశం ప్రభుత్వమున కెంతవరకు అస్తిత్వముండెను? బిటీషువారి పాలనలో మనుషులు ముంటి మిమట్టి యుండెనా?

కాబట్టి తరాటి సూక్తిముక్తావళి

(మిగతా 6వ పేజీలో)

మనము-నేటి మన సాహిత్యము:

"ప్రస్తుత కవుల ప్రమాదకరమైన వ్యామోహాలు"

బాధ్యత తెలియని మనుషులు కొందరు సాహిత్యాన్ని బజారుసరుకుకి పంపుతుంటే సాహిత్యధర్మమీద అపారమైన ఎళ్ళాపంగల సాహితి కొత్తహృదయం భగ్గున మండిపోతుంది ఈమధ్య నాకొక పుస్తకంపై విమర్శవ్రాస్తూ ఇందులో బజారు వ్యామోహాలున్నాయంటే అదేదో బూతువదమనుకొని అటువంటి వేవో తనలో వున్నాయని అందుకు ఆ రచయిత కోపం తెచ్చుకున్నాడట బజారువ్యామోహం అంటే అదేమీ బూతుమాటకాదు కాని సాహిత్య దృష్ట్యా అంతకన్నా దిగజారవలసిన స్థాయి అంటూ లేదనిమాంచించే ఒకశబ్దం ఈరకమైన పరిస్థితికి ఆధునిక రచయిత దిగిపోతూ "నాది బజారువ్యామోహా" మని కనుక ఏనిమర్శకుడన్నా అంటే 'అదేమిటని రచయిత ఎదురుప్రశ్న వేస్తున్నాడంటే అదేమిటో తెలియకుండానే ఆస్థాయికి వాళ్ళు దిగజారిపోతున్నారని స్పష్టమౌతుంది ఇది మాత్రం చాలా విదారకరం అందువల్ల ఈరకమైన బజారు వ్యామోహాలేమిటో తప్పకుండా మనం పరిశీలించవలసివుంది

కవిత్వమంటేరసాన్ని నిష్పన్నం చేసే రచన అందుకు—శబ్దం, అర్థం సాధనాలు వైయాకరణులచే సంస్కరింపబడ్డశబ్దంచే రమణీయార్థాన్ని ప్రతిపాదించి రసం నిష్పన్నంచేస్తే అది కవిత్వం ఇందులో తిరిగి మరొక విభజనవుంది శబ్దం అర్థం బాహిరంగిశాలు తద్వారా లభించేరసమూ ధర్మమూ అంతరంగిశాలు అంటే ధర్మప్రతిపాదనకొరకు రసవంతమైన శబ్దాలాలకూర్చువేయడం కావ్యమన్నమాట ఇది ఒకవిషయం రెండవది ఈ శబ్దార్థాలను ఒకరకమైన పద్ధతిలో ప్రక్రియలో నడిపించడం ఇది ఛందాలిని సంబంధించిన విషయం తర్వాతచేప్పేభావం మనోహరంగా ఉండటం కోసం చేసే అలంకారాలూ వాడిల్పిమూ ఇవి ప్రధానమైన విషయాలు ఈవిషయాలను శక్తిమంతంగాపోషించినవాడు కవిఅవుతాడు లేనివాడు మంత్రిపదవికోసం గోరివద్ద సక్కలాగ తిరిగే నాయకమాన్యునివలె కవినామం కొంతకు అఱ్ఱులు చాచి కూర్చున్న మనిషిమాత్రం అవుతాడు అంతకుమించి మరేమీకాడు అయితె వాటిని శక్తిమంతంగా పోషించకపోగా భ్రష్టం చేయడమనేది మానం బజారు స్థాయికి అతనిని దింపుతుందని చెప్పవలసివుంటుంది అయితే ఆ చెడిచే తీరును కొంత పరిశీలిదాం

(1)అన్నిటికంటే ముఖ్యమైనదశబ్దం శబ్దమనే ఇటుకలతోనే కవి కావ్యసౌధం నిర్మిస్తాడు అయితే ఆరేశబ్దాలుచాలా చక్కగా పొంకంగా అతికేవిగావుండాలి అమధ్య భూగర్భశాస్త్రవేత్తలు కొండాపురంవంటి ప్రాంతాలలో కొన్ని ఇటుకలను కనిపెట్టారు అవి మూలలుకలిగివున్నాయట అంటే మూలలు కట్టవలసి వచ్చినప్పుడు ఇటుకను ఇరుగగొట్టకుండా అలాంటి ఇటుకనేపెట్టి కడితే ఎంతో గట్టితనం లభిస్తుందని వారి భావం అలాగే కవికూడా జాగాధృతంగా అతికేశబ్దాలను పరుకుంటాడు తెలుగుశబ్దాలూ తెలుగులో జీర్ణించుకున్నశబ్దాలూ ఎరుకుంటాడు తెలుగులో జాగా పొత్తుకలిని ఎలాంటి పరిస్థితిలోనూ విడిపోని సమ్మేళనగల సంస్కృతం శబ్దాలను పరుకుంటాడు అప్పుడు అందమైన భవనం ఏర్పడుతుంది అలాకాకుండా ఎవరన్నా టర్కీ భాషనుండి పదాలను తెచ్చాడనుకోండి, లేదా ఇంగ్లీషు భాషనుండి అర్థంపర్థంలేకుండా మాటలనుతెచ్చి తెలుగులో అక్రమసంబంధం కలుపుతున్నాడనుకోండి, "బ్రెయిన్‌లో జెనరస్ ప్రద్రలయింది—స్పెయిన్‌లో పెయిన్ ప్రారంభమైంది" అన్నాడనుకోండి—అది బజారుసాయి" వని అంటాము సాహిత్యపీఠానికి చెందని విషయం అయితే వేలాంవెట్టిగా దానిని అనుకరించి అదేదో అపూర్వమైన ఎమయంగా తవగ్రంథంలో మాని ఆక్షేపించుకొనడానికి ప్రయత్నిస్తారనుకోండి కొందరు అప్పుడుదానిని 'బజారువ్యామోహం అంటాము

(2) అర్థ అనేది ఎదుటివాడికి అర్థం కావడం కోసం తోడపడటం కోసం వ్రాస్తాము అయితే అందులోవ్యక్తుల తర తమ భేదాలుండవచ్చు అదివేరే విషయం అందులో తప్పేమీలేదు అయితే వ్రాసేటప్పుడు తనకూ దేవుడికీ మాత్రమే తెలుసునని ఇప్పుడు ఆదేవుడికి మాత్రమే తెలుసునవే సాయిలో రచన భావాలయినా చేస్తే అభం శుభం ఎరుగనిసాహిత్యవ్యాపారంలో కొత్తగాధుల్లి కూడా నిలువుపా కూల్చివేసే పాఠకుల మధ్యగల విశిష్ట సంబంధానికి ఏకైకమైన ముఖ్యబంధం—ధర్మంతోపమే కవి భావ్యం వాస్తాడు ధర్మప్రభోధాన్ని తనకు తెలియకుండానే శాంతాసమ్మితంగా పాఠకుడు పొందుతాడు ఈధార్మిక విధానమే వాల్మీకి నుండి వ్యాసునినుండి కాళిదాసునుండి పవిత్రయనుండి యుగయుగాలవఱకూ ఇరుగుతూ వుంటుకది అందుకు విరుద్ధమైన వాటిని ఆర్నాల్డ్ జేకన్ వంటి పాశ్చాత్యులు తీవ్రంగా నిందించిన విషయం కూడా గమనించకుండా ఇంగ్లీషువాళ్లు వేసిన పిలి మొగలను, కసరత్తులను తెలుగులో ప్రదర్శించి ఇదే కవిత్వమంటే అని ఎవరైనా అంటే దానిని సాహిత్యమంటే అలా పోలూ తెలియని మనిషి నిజమేకాబోలునుకొని పుస్తకం లావుపుట్టో మిలమిలమనట్టో లేక ధరను బట్టో నమ్ముతాడేమో కాని, సాహిత్యంలో ఓనమాలు వచ్చినవాడుకూడా ధర్మప్రాతిపదికమీద నిలవని గ్రంథాన్ని నిర్మొగమాటంగా తన్ని వేస్తాడు తన్ని వేయాలికూడాను అది క్రీడాభిరామమా కవిచౌదప్పు గ్రంథమా, రాదికా స్వాంతనమా లేక రతివిరహస్వనమా మహాప్రస్థానమా లేక మన తెలివితక్కువ ప్రభుత్వం ఇంకా నిషేదించని మరుపుస్తకాలా—ఏమిటని అనే

(మిగతా 4వ పేజీలో)

ముదిగొండ శివప్రసాద్

పవిత్రమైన అమృతపుత్రుడైన మానవుని పుని మనస్సులో విషంపింజే రసాజాపాలు అది తిక్కనవరించినా చలం వర్ణించినా 'బజారుకుక్క మధు వర్ణించినా అది నిందింప వలసిన విషయమే దానిని ఎవరైనా దానినే అనుసరించడానికి-అనుకరించడానికి ప్రయత్నిస్తే దానిని 'బజారువ్యామోహం అంటాము

(4) ధర్మమనేది కవిత్వానికి ఆధారశిల కావ్యత్వానికి పరమలక్ష్యం కవి

కథానిక:

ఇద్దరు సైనికులు

సైనికుడు చుట్టూచూశాడు ఎవరూ ఆశనజడలేదు గుట చాటుకు వచ్చాడు రైఫిల్ క్రిందపెట్టి బరువు తీర్చుకొన్నాడు దాహానికి ఏదో త్రాగాడు కూర్చున్నాడువిశ్రాంతిగా కాదు అశాంతిగా

భయంకర ధ్వనులు మా తం వినిపిస్తున్నాయ్ తుపాకీలూ మెషిన్ గన్‌లు ప్రేలుతున్న ధ్వనులు!

ఆ సైనికుని హృదయాంతరాళాల్లో చొచ్చుకు పోతున్నాయ్ ధ్వనులు ఆవేదనను కలుగ చేస్తున్నాయ్ ఆలోచనలు అలజడి చేస్తున్నాయ్ ఎందుకీ యుద్ధం?

రెండు దేశాల మధ్య యుద్ధం!పొలిమేరల తగువు పెట్టుకొని యుద్ధం?

శాంతికి ప్రతిరూపమైన దేశం ప్రజాస్వామ్యదేశం విశ్వశాంతిని

యం. సత్యనారాయణ

కాంక్షించే దేశం మానవ జాగృతిని రక్షించే దేశం అపకారికి కూడా ఉపకారం చేసే దేశం అయిన ఆ దేశ శాంతి పోపాలను కూలద్రోసి, ఐకమత్యాన్ని అల్లకల్లోలం చేయాలని అభివృద్ధిని చూసి ఓర్వలేక అమాయకపడుతూ ఆ దేశాన్ని దురాక్రమణచేయ సమకట్టి, సరిహద్దులలోనికి చొచ్చుకొని వచ్చి అన్యాయంగా యుద్ధం చేస్తుంది తన దేశం!

నాను గీచిన గీతను కావే చెరిపివేసి రెండు కాలుకల సిద్ధాంతాన్ని అవలంబిస్తున్నది తన దేశం!ఎంత బుద్ధిహీనత! ఎంత అల్పత్వం?

'అదిగో ఆ దేశంలో అపారమైన ఖనిజ సంపదవుంది భౌగోళికంగా సంక్రమించిన సంపద అన్నం!జీవ నదులకు జీవగట్టు!

ఈవారం గ్రహబలం

1-9-1963 మొదలు 7-9-1963 వరకు

గ్రహస్థితి

మిధునంలో రాహువు సింహంలో రవి శుక్రులు, కన్యలో బుధులు కన్య తులలలో కుజుడు, ధనుస్సులో కేతువు, మకరంలో వక్ర శని, మీనంలో వక్ర గురు, మకర, కుంభ, మీన, మేషాలలో చంద్రుడు.

మేషం

(అశ్వని భరణి, కృత్తిక 1)

ఉపకారమంటే చెవికోసుకుంటారు. అడగడమే తడవు. ఎదుటి వారి మంచి చెడ్డలు, నిజానిజాలు తెలుసుకోకుండా మాట ఇస్తారు. తరువాత చిరాకు పడతారు పనుల యందు ఒక నిర్ణయ మంటూ ఉండదు. తోచినది వెంటనే చేయడం, దానివల్ల ఆప్తులతో నిందలు, నిష్ఠూర్యాలు తెచ్చుకోవడం జరుగుతుంది వారాంతమందు కుటుంబంలో అనారోగ్యాలు స్త్రీలతో కలహాలు వచ్చే అవకాశాలున్నవి కాంట్రాక్టులు అగ్రిమెంట్లు, చివరి వరకు నిర్వహించరు. అదాయానికి మించిన ఖర్చులవుతాయి. దాతృత్వాలకు, దండుగలకూ డబ్బు ఖర్చుచేస్తారు. శరీర ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోండి ఉద్రేక పడకండి. వృత్తి వ్యాపార ప్రయత్నాలు అనుకున్నంతగా సాధించలేరు. ఉద్యోగం మామూలుగా నడిచి పోతుంది.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2)

మాట నిదానం లేకపోవడం వల్ల ఇతరులను, నిందించడం, నిందపడడం జరుగుతుంది. పనులు ఎంత శ్రద్ధగా చేసినా ఫలితం మాత్రం అంత తృప్తిగా ఉండదు. బంధువులు మిమ్ములను మోసం చేసే సూచనలున్నవి పాత పంతాలు చేయడంలో తొందరపాటు పనికిరాదు. కాంట్రాక్టుపనులు వసూలు చేస్తారు. కాని వాటిని శ్రద్ధగా నిర్వహించలేరు. ప్రయాణాలు సాగవు. పిల్లలను గురించిన ఆనందం పొందుతారు. రాబడి బాగుంటుంది. పెట్టుబడులకు, వ్యవసాయపు పనులకు విరివిగా డబ్బు ఖర్చుచేస్తారు. పుణ్య కార్యాల యందు ఆసక్తి పెరుగుతుంది. అన్ని హంగులూ కనిపిస్తున్నా సుఖం మాత్రం లోపిస్తుంది. పలుకుబడికి లోటుండదు. వృత్తి వ్యాపారాలలో కార్య భారం పెరుగుతుంది. ఉద్యోగం ప్రశాంతంగా గడిచి పోతుంది.

మిధునం

(మృగశిర 3, 4 ఆరుద్ర, పునర్వసు 1, 2, 3)

అదాయం పెరుగుతుంది. ఇతరులకు చేయవలసిన పద్దులాట్లు చేసుకొని కొంత దేతికి మిగల్చగలుగుతారు. పిల్లల వస్తు వాహనాలకు, శుభ పంతోపాలకు కూడా విరివిగా ఖర్చు చేస్తారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ప్రతి చిన్న విషయానికి విసుగుదల చెందుతారు. విద్యా విషయక చర్చలలో పాల్గొంటారు. దూరబంధువుల నుంచి ఆహ్వానాలతో పాటుసంతోష వార్తలందుతాయి ఇంజనీరింగు, యంత్రములకు సంబంధించిన కార్యక్రమాలు అనుకూలించును. కాంట్రాక్టు పనులు చురుకుగా సాగుతాయి సమావేశాలలో పాల్గొంటారు స్త్రీల సలహా సహాయాలు లభించు అవకాశాలున్నవి వృత్తి వ్యాపారాలు మీ అంచనా ప్రకారం సాగిపోతాయి. ఉద్యోగంలో మీ పలుకబడిని వినియోగించి ఇతరులకు ఉపకారాలు చేస్తారు.

కర్కాటకం

(పునర్వసు 4. పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో డబ్బును గురించి చేసే ప్రయత్నాలు కలిసివస్తాయి. కోర్టుకేసుల ప్రయత్నాలు కలిసివస్తాయి. వివాహాలయందు జయం సాధిస్తారు వారాంత మందుబంధువులతో కారణంలేని నిందలు వాగ్వాదాలువచ్చే అవకాశాలున్నవి. మీమాటలను వారు అపార్థం చేసుకుంటారు దానధర్మాలు, పుణ్యకార్యాలు చేస్తారు, ఒక ముఖ్య కార్యంలో అశాపూర్తి చేసి, ఇక ఫలితం చేతి కందుతుందనే సమయాని ఒకరు అడ్డుపుల్ల వేస్తారు చివరికి అనుకూలమైనా శాంతాత్మిక అందోళన కలుగుతుంది వ్యవసాయపు పనులకు అటంకాలు వచ్చును. ఇతరపనుల కారణంగా కుటుంబవిషయాలను అశ్రద్ధ చేయకండి. యంత్రములు, వాహనముల లా వాదేవీలు తృప్తిగా సాగుతవి, సాంకేతిక సంబంధ కలవారికి తీరికుండదు. వృత్తి వ్యాపారాలలో శ్రమ పెరుగుతుంది. ఉద్యోగంలో మార్పు ప్రయత్నాలు చేస్తారు.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

ప్రారంభంలో కనిపించిన చికాకులు, క్రమంగా సడుకుంటాయి. అటంకాలు తొలగిపోయి కార్యములందుఉత్సాహం, ధైర్యంకలుగుతుంది విద్యయందు ప్రోత్సాహంకలుగుతుంది అనుకోకుండా ఒక చిరకాల మిత్రుని కలుసుకుంటారు. గతం ఎదురు చూస్తున్నదూరపువార్తలు బాబులు అందుతాయి. కాంట్రాక్టు పనులనుగురించి వౌకర్యము పెంచుకొంటారు. గృహనిర్మాణ ప్రయత్నాలు చేస్తారు: బందు వృద్ధి కలుగుతుంది. అదాయం పెరుగుతుంది. మిత్రులను, పెద్దలను సంతోషపరచడానికి డబ్బు ఖర్చుచేస్తారు అధికారులతోవచ్చిన అభిప్రాయభేదాలు పరుకుంటాయి. మొండి ధైర్యంచేసి అనవసరపు బాధ్యతలు పెంచుకోకండి. ఉద్యోగంలో అనుమానాలు తొలగి పోతాయి. వృత్తి వ్యాపారాలు తృప్తిగాసాగి పోతాయి.

కన్య

(ఉత్తర 2,3 4, హస్త, చిత్త 1,2)

ఈ వారంలో చెప్పుకోతగినమార్పులు కాకపోయినాలోగడకంటెబాగావరణం మెరుగుగా కనిపిస్తుంది. అదాయం వచ్చింది వచ్చినటు ఖర్చు అయిపోతుంది కుటుంబంలో అనారోగ్యాలవల్ల ఇతర దండుగలవల్ల చికాకులు వస్తాయి. మీతో విరోధంగాఉన్న ఒక వ్యక్తితన తప్పు కాదుతెలుసుకొని మనసు మార్చుకుంటాడు. మీరుకూడా వెనుకటి సంగతులు మరచి, రాజీగా పోవడం మంచిది. పనులు కొంతవరకు చురుకుగా సాగుతాయి, అధికారులవల్ల కావలసిన పనులు పూర్తిచేసుకుంటారు. ప్రయాణాలు సాగవు. స్థిరాస్తికి సంబంధించిన నిర్ణయాలు పూర్తి అవుతాయి. శుభ కార్యాలకు బంధువులసహకారం లభిస్తుంది. వ్యవసాయ పనులు చురుకుగా సాగుతాయి. వృత్తి వ్యాపారాలు ఫలితం నిలవచ్చును. ఉద్యోగంలో ప్రశాంతత ఉంటుంది.

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

అందరిలో మంచిగా ఉంటామని చేత సైనంత వరకు ఉపకారాలు చేయాలని ప్రయత్నం చేస్తారు. ఎదుటి వారు కూడా అభిమానంగా ఉంటే ఇబ్బంది ఉండదుకాని వారి స్వలాభాలకే మీతో చేరుతారు. అందువల్ల విశ్వాసం లేని మనుష్యులను దగ్గరకు చేర్చకండి. ప్రయాణాలు చేయవలసి ఉంటుంది. భూములు గృహములకు సంబంధించిన అగ్రిమెంట్లు ఒప్పందాలు పూర్తి అవుతాయి. దూరప్రాంతాలనుండి సంతోష వార్తలు జాబులుతప్పక వ్యవసాయపు పనులకు వౌకర్యము పెంచుతారు. డబ్బు చేతికందుతుంది, పెట్టుబడులకు డబ్బుఖర్చు చేస్తారు. బంధు మిత్రుల కాకపోకలు ఎక్కువగా ఉంటాయి. పనుల యందు తీరిక ఉండదు. వృత్తి వ్యాపారాభివృద్ధులను గురించి ఆప్తులతో సంప్రతింపులు జరుపుతారు. ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు కనిపిస్తాయి,

వృశ్చికం

(విశాఖ 4. అనూరాధ, జ్యేష్ఠ)

పనుల తొందరలవల్ల ప్రయాణాలు చేస్తారు. బుద్ధికుశలతతో ఇతరులు కలుగచేసే అటంకాలు సర్దుకుంటారు. బంధు మిత్రులతో విసుగుదలగా మాట్లాడుతారు. గురువులవంటి పెదలను కలుసుకుంటారు. కుటుంబంలో శుభ కార్యాలకు ధనవ్యయం చేస్తారు.కాబడితృప్తిగా ఉంటుంది. ఆరోగ్య విషయంలో ముందు జాగ్రత్తలు తీసుకోండి దైవికంగాకొన్ని మార్పులు వచ్చును. అనిమీ పురోభివృద్ధికి తోడ్పడుతాయి. విద్యావ్యాసంగాలకృషి తృప్తిగా కొనసాగుతుంది స్త్రీలతో నిష్ఠూర్యంగా మాట్లాడకండి వ్యవసాయపు పనులుచురుకుగా సాగును రాజకీయాలకు పరోక్షంగా సహాయపడుతారు. పిల్లలవల్ల ఆనందం కల్గుతుంది. వృత్తి వ్యాపారాలు క్రమంగా కనిపించినా లాభాలు లోటుండదు. ఉద్యోగంలో తీరికఉండదు.

ధనుస్సు

(మూల పూర్వాషాఢ. ఉత్తరాషాఢ1)

సంఘంలో మర్యాద మన్ననలు పొందుతారు. మీ పలుకుబడితో ఒకరిదరు మిత్రులకు సహాయం చేస్తారు. వౌకర్లు కాలేదార్లు మీకు క్రమక్రమంగ కుంటా పనులు చక్కచేసి పెడతారు. సాహిత్య రంగంలో ముందుకు పోగల్గుతారు. అదాయం చేతికందుతుంది. బంధువులకు, ఇన్సూరెన్సులకు, గృహములు మరమ్మతులకు డబ్బు ఖర్చు అవుతుంది. చేతిలో ఉన్నది ఖర్చు చేసి మీ స్వీయ ఖర్చులకు స్నేహితుల వద్ద ఋణాలు చేయవలసివస్తుంటుంది. ప్రయాణాలు, సావ చలన ప్రయత్నాలు చేస్తారు కుటుంబంలో బంధు రాక సంతోషాన్ని కల్గించును. ఉద్యోగంలో జవాబు దారీ పెరుగుతుంది మీయందు నమ్మకంతో అధికారులు వారి పనులు కూడా మీపైన త్రోసి వారు ప్రక్కకు తప్పుకుంటారు. వృత్తి వ్యాపారాలలో లోటుండదు

మకరం

(ఉత్తరాషాఢ 2 3,4. శ్రవణ ధనిష్ట1,2)

ప్రతివిషయం స్వయంగా చూచుకోవలసి ఉంటుంది ఇతరుల మీద ఆధారపడే సమయం కాదు ఒక వేళ ఎవరైనా సహాయం చేస్తామని ముందుకు వచ్చినా వారిని నమ్మడానికి వీలులేదు. శ్రమకు ఓర్చి ఏదో విధంగా కార్య సాధన పొందుతారు, అదాయం లోగడకంటె మెరుగుగా ఉంటుంది. పొద్యమైనంత వరకు ఖర్చులు తగ్గించి పొదుపుగా వాడడం నేర్చుకోవాలి కాంట్రాక్టు పనులు పూర్తి చేస్తారు మానవ పనులు సంపాదించడానికి అధికారులను ఆశ్రయిస్తారు పుణ్య శుభ కార్య ప్రయత్నాలు జరుగుతాయి, బంధురాకవల్ల కుటుంబంలో ఆనందంగా ఉంటుంది. పిల్లలను గురించి క్రొత్త ఆలోచనలు చేస్తారు. దూర బంధువుల ఆరోగ్యం బాగుండదు వృత్తివ్యాపారాలలో కొంత జాగ్రత్త, నిదానం అవసరం ఉద్యోగం మాట పడకుండా పర్దుకు పోతారు.

కుంభం

(ధనిష్ట 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కాలం బాగుందని దురాశకు పోకండి ఆర్థిక విషయంలో జాగ్రత్త అవసరం. మిమ్ములను మోసంచేసి, చిక్కులలో ఇరికించడానికి ప్రయత్నించే అసూయాపరులు కొందరుంటారు అందువల్ల మానవ వ్యక్తులతో వ్యవహరించేటప్పుడు తగు జాగ్రత్త తీసుకోండి. స్థిరాస్తికి సంబంధించిన తగాయిదాలు తీరిపోవును. వ్యవసాయపు పనులు, కాంట్రాక్టులు తృప్తిగా సాగుతాయి. విద్యావిషయమైన కృషికి, రచయితలకు పోత్సాహంగా ఉంటుంది. పిల్లల చర్యల వల్ల అగ్రహాంకలుగు అవకాశాలున్నవి దూర ప్రయాణాలు ప్రస్తుతం వాయిదా వేసుకోండి. మీ భాగ్యవరంలో ఒకరు అభివృద్ధికి వస్తారు. దేవతా దర్శనం చేస్తారు. వృత్తి వ్యాపారాలను గురించి చేసే కృషి అనుకూలిస్తుంది. ఉద్యోగంలో మానవ అవకాశాలు కన్పించును.

మీనం

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర, రేవతి)

మీకు దైవానుగ్రహంబాగుంది. దానిలో ఎటువంటి క్లిష్ట సమస్యలు వచ్చినా సర్దుకుంటారు. కుటుంబలో మీరుతగు జాగ్రత్తతో అనవసరపు కలతలు, వాగ్వాదాలురాకుండా వ్యవహరించాలి మిత్ర సహాయం కొంతవరకు మీ కార్యకలాపాలలో ఉపకరిస్తుంది. విద్యా సంబంధమైన కృషికిప్రోత్సాహం లభిస్తుంది వారప్రారంభంలో డబ్బుకుసంబంధించి చిన్న లావాదేవీలు పూర్తిచేసుకోండి. చివరి భాగంలో మోసాలు, నష్టాలు కలిగే సూచనలున్నవి. వ్యవసాయపుపనులు ఉత్సాహంతో జరుపుతారు. పిల్లలవల్ల ఆనందం కలుతుంది. కోర్టు కచ్చేరి వ్యవహారాలు మీ అందజాబ్రకారం సాగిపోతాయి. వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉండును. ఉద్యోగంప్రశాంతంగా గడిచిపోతుంది. గర్భశోకంలో సలత కనిపించవచ్చు.

మీ ప్రశ్నకు జవాబు

మే. వి. వ (దేవరకొండ) ఆర్నెలరులో ట్రాన్సుఫరుకు అవకాశములున్నవి

పే. మ (సంద్యాల్) తప్పక ప్రథమ శ్రేణిలో ప్యాసవుతారు.

భా. సూ. బా (దుర్గా అగ్రహారం) క్లాములో ప్యాసవుతారు.

కీ. రామ రె (రాజిగుండ) మీ ఇంగ్లీషు తేది 18—8—1944 నీటు దొరుకుతుంది.

ఎ. ప్ర. రె (తిరుమలగిరి) మీ ప్రయత్నం సఫలమవుతుంది

ఆర్. రా. చంద్రా (ఊటుపల్లి) వచ్చే సంవత్సరం జూన్ నెలలో ఉద్యోగం స్థిర పడుతుంది.

వై. జ. (నవీపేట) గ్రాడ్యువేషన్ పూర్తి అవుతుంది.

కె. యా. అ (ఖమ్మం) రెండు సంవత్సరముల వరకు చదువుసాగును. 1965లో ఉద్యోగం, వివాహం.

కె. కృ (హైదరాబాదు) అక్టోబరు పరీక్షలో జయంపొందుతారు

పి. జా. రా (కర్నూలు) వ్యాపార సంస్థలో ఉద్యోగము జీవితము గడుపుతారు

బి. జా. రా. (బొంపాల్ పేట) పరీక్షలో జయము పొందుటకు శ్రమపడవలెను.

బొ. కు. రా (తూములూరు) పరీక్ష ప్యాసగుటకు గట్టి కృషి అవసరం 22లో స్థిరమైన ఉద్యోగము దొరుకుతుంది.

ఎ. కె. జ. ప్ర. రా (జక్లేరు) ప్యాసవుతుంది

కె. ల. సరా (జాండూరు) ఆరు మాసములలో సర్టిఫికేటు చేతికంది ప్రమోషన్ లభిస్తుంది.

భా. వెం. రా (ఖమ్మం) 28 వయసులో వివాహము జరుగును.

ర. లూ. రెడ్డి (సంగడిగుంట) వాల్టు మాసములలో మీ చిక్కులు తొలగి ఉద్యోగ ప్రాప్తి లభిస్తుంది

బి. అంజాదాస్ (జాంబాగ్) మీకు వివాహమైన దగ్గరనుండి మంచిరోజులు ప్రారంభమగును. సుఖముగా గడిచి పోతుంది

వి. శాలిం (హనుమకొండ) దసరా నుండి మీ రోజులు బాగుపడతాయి

యా. శా (మునిరాంబాగ్) వాల్టు మాసములలో సంతాన మాచవలు కన్పించును.

చి ఆర్ సరా (పాతఅల్వాల్) ప్యాసవుతుంది.

మనం-మన ఆరోగ్యం

రక్తాన్ని గురించి మనకెంత తెలుసు?

శరీరంలో రక్తం అత్యంత ప్రధానమైన పాత్రను వహిస్తుందని అందరికీ తెలుసు రక్తం లేనిదే మనిషి బ్రతకలేడు. కాని రక్తాన్ని గురించి మనకెంత తెలుసు?

రక్తం మామూలుగా నిర్వర్తించే కర్తవ్యాలే గాక, నేడు చాలా యితర ప్రయోజనాలకు కూడా ఉపయోగిస్తున్నారు.

ఆ ఇతర ప్రయోజనాలేమిటో ఈ క్రింది వ్యాసం తెలియజేస్తుంది పోలియట్ యూనియన్ లోని యుక్రేనియన్ స్టాఖెస్కో క్లినికల్ వైద్యశాస్త్ర సంస్థకు చెందిన హెమటాలజీ డిపార్ట్ మెంటుబారు ఆవిషయమై అనేక పరిశోధనలు చేస్తున్నారు.

రక్తనిర్మాణం

రక్తాన్ని ఒక పాత్రలోకి ప్రవహింపజేసి వుంచితే కొంతసేపటికది రెండు పొరలుగా విడిపోతుంది. అడుగున వుండే పొర, ఎరిత్రోసైటిస్, ల్యూకోసైటిస్, ఇతర రక్త కణాలతోనూ కూడి వల్లగా దళసరిగా వుంటుంది. పైన వుండేపొర తేలికగాను, అంబరు రంగు కలదిగాను వుంటుంది. దాన్ని ప్లాస్మా అంటారు.

ఈ ప్లాస్మాని కాసేపు ఒక గాజుకడితో కదలిస్తే తెల్లటి మాంసకృత్తు గడ్డకడుతుంది ఫైబ్రిన్ అనే పదార్థం క్రిందికి చేరుకుంటుంది. ఈ ఫైబ్రిన్ లేని ప్లాస్మా తేలికరంగు కల్గిన ద్రవపదార్థం. దాన్ని సీరమ్ అంటారు. దీనిలో శరీరానికి కావలసిన పోషక పదార్థాలు వుంటాయి.

ప్రముఖ సోవియట్ శాస్త్రజ్ఞుడు ఎ. ఫిలటోవ్ రక్తాన్ని నిలవచేసే విధానాన్ని పరిశీలించాడు. దానిపైన ఒక గట్టి పొర ఏర్పడుతుందని తెలుసుకున్నాడు అది నిర్మలమైన ఫైబ్రిన్ లాగ కనిపించింది. ఈ పదార్థాన్ని గురించి తెలుసుకోడం కోసమే శాస్త్రజ్ఞులు చాలా కాలంగా కలలుగంటున్నారు ఎందుచేతనంటే గాయాలను మాన్పడంలోను. వాటికి ఇతర అంటువ్యాధులు సోకకుండా రక్షించడంలోను ఈ పదార్థం చాలా చురుకుగా పనిచేస్తుంది.

ప్రొఫెసర్ ఫిలటోవ్ ఫైబ్రిన్ పొరలను తయారుచేసే పద్ధతులను వివరించాడు. ఇప్పుడది చాలా వైద్యశాలల్లో ఉపయోగించబడుతోంది. ఇతర ప్రదేశాలలో వుండువడిన భాగాన్ని తొలగించడం కాకుండా, అవుండుమీద ఈ ఫైబ్రిన్ పొరను కప్పుతారు. అప్పుడది మానిపోతుంది

రక్తాన్ని నిలవచేయడం

రక్తాన్ని ద్రవరూపంలోనే నిలవచేయడంలో చాలా చిక్కులున్నాయి, అందువల్లనే శాస్త్రజ్ఞులు దానిని పొడిచేసి ఆ రూపంలో నిల్వచేస్తున్నారు. ప్లాస్మాసీ ఎండబెట్టడం. గట్టిపడేట్లు చేయడం, ఆ రూపంలో నిల్వచేయడం కష్టంకాదు కాని ఎరిత్రోసైట్స్ ను వేడిచేస్తే అది త్వరగా చెడిపోతుంది. దాన్ని నమ్మదగినికి నిలువలేదు ఒకసారి, ధ్రువమండలంలో డాక్టర్లు ఒక రోగికి రక్తం ఎక్కించవలసివచ్చింది అక్కడ చలికి రక్తం గడకట్టుకుపోతుంది అందుచేత వారు దాన్ని కరగబెట్టవలసి వచ్చింది. వారికి మరో మార్గం లేకపోయింది, గడ్డకట్టిన రక్తం వ్యతిరేక ఫలితాలనిస్తుందని అందరికీ నమ్మకం.

ఆ ఆపరేషన్ విజయవంతం అయింది. దానిపై లెనిన్ గ్రాడ్ కు చెందిన ప్రముఖ శాస్త్రజ్ఞుడు ఎ. బెల్యకోవ్ అనేక ప్రయోగాలు చేశాడు. ముఖ్యంగా రక్తాన్ని కరుడు కట్టించడంపై చేశాడు. కరుడు కట్టిన రక్తానికి, గ్లూకోజ్, సోడియం సిట్రేటుమొదలైనవి కలిపిచేసిన ద్రావణం కలిపితే మంచిదని సూచించాడు. ఆ ద్రావణం 14 డిగ్రీలలో కూడా రక్తంలో మంచుగడ్డ ముక్కలు ఏర్పడకుండా కాపాడుతుంది.

ఆ విధంగా ఎరిత్రోసైటిస్ గడ్డకట్టుకుపోలేదు. సోవియట్ శాస్త్రజ్ఞుడు కనిపెట్టిన ఈకొత్తపద్ధతి రక్తాన్నిమామూలు స్థితిలోనే ఇదివరకు వుంచుతున్న కాలంకంటె రెట్టింపుకాలం నిల్వవుంచడానికి వీలుకల్గించింది. ఈ రకంగా చల్లబరుచు, బడిన రక్తం 8నెలల వరకు నిల్వవుంచి ఎప్పుడుపడితే అప్పుడు రోగికి ఎక్కించవచ్చు. అనేక వ్యాధులకు మందులు తయారుచేయడానికి కూడా ఈ రక్తాన్ని ఉపయోగించవచ్చు.

రక్తంనుంచి మేకులు

మొదట అది నమ్మశక్యానిదిగానే కనిపిస్తుంది. కాని, నిజం. రక్తాన్ని మేకులు తయారు చేయడానికి ఉపయోగిస్తున్నారు. మేకులంటే. మనం గోడల్లో కొట్టే మేకులు కాదు మానవ శరీరంలోని అవయవాలను రిపేరుచేయడానికి ఉపయోగించే మేకులు.

ఎముక విరగడమనేది ప్రమాదకరం దాన్ని సవరించేయడం చాలా కష్టం. కొన్ని సందర్భాలలో ఆ మనిషి చాలా వెలలవరకూ పనిచేయలేడు. విరిగిన ఎముకలను అతికే విధానాన్ని మరకంచేయడానికి శస్త్రవైద్యులు రకరకాల ఆకారాలుగల లోహపు మేకులను ఉపయోగిస్తారు వాటి సాయంతో ఎముకలు అతుక్కుంటాయి. తొందరగా సవరం అవుతాయి.

కాని, సవరం అయినతరువాత కండరాలను తొలిచి ఆ మేకులను తీసివేయాలి. వాటిని శరీరంలో వుంచకూడదు.

గట్టిపడిన రక్తకణాలను గురించి పరిశోధించేటప్పుడు. ప్రొఫెసర్ ఫిలటోవ్కి వాటిని అటువంటి నిర్మాణాత్మకమైన పనికి ఎందుకు ఉపయోగించకూడదు అనే ఆలోచన వచ్చింది. ఆయన మానవపై ఒక ప్రత్యేక విధానం ద్వారా రక్తపు మేకు ఒకటి తయారు చేయబడింది. అది పెళుసుకాదు. విరగదు. నల్లగా ప్లాస్టిక్ మేకులాగ వుంటుంది. దదరపు సెంటీమిటరుకు 185 కిలోల బరువు ఆపగలదు.

లోహపు మేకులాగ వాటిని శరీరంలో నుంచి పైకి తీయవసరంలేదు. కొంత కాలానికవి మెత్తబడి శరీరంలోని రక్తంతో కలిసిపోతాయి.

"దేశమంటే మట్టే"

(8వ పేజీ తరువాయి)

యేమంటే— "దేశమంటే మట్టే" మనుషులు కాదోయ్ త్రికాలా కాదోయ్ దైవిశ్వకవియైన శాశ్రీశ్రీ మాట్లాడుతూ వలె చూడుడు "ఆత్మేత్ర ప్రత్యవహారేణ. సోవహారేణ దుర్జనః। దుర్జనుడు ప్రత్యవహారముచేతనే కమించును. ఉపకారము చే ఎల్లప్పుడు సుఖమిం పడు అని శాస్త్రార్థము Breaths there the man with soul so dead, who never hath said that this is my land" అనే ప్రసిద్ధ దేశభక్తి కవిత కర్థమేమి? మనోజవి అనిపించుకోదగినవారి మాట్లాడ సర్వశాలా భాగ్యముగా ఉండవలెగాని శాశ్వాత్మిక నివాదములైనవో ఉపయోగములేదు. ఈ మాట్లాడిపాలంగట్టకోసం ప్రాణాలువిడిచే వారికోసం చెప్పబడిందంటే మనమే మన జాలము అలా విడిచేవారిని పమపలేము. ఒక కవిని నలుగురు పొగడుతున్నప్పుడు మనమందు కూరకుండవలెనని పొగడే వాళ్ళను చూస్తూ ఊరకుండ గలము రాజకీయాలందుకో ఏమైనా ఉంటే అప్పుడు లేమవ లేము

ఇద్దరు సైనికులు

(8వ పేజీ తరువాయి)

యుడు ఆశ్చర్య పోయాడు!

నిరాయుధుణ్ణి చంపటమా....అతను శత్రువు మరి!

భారతీయుడు భాధపడుతున్నాడు!

సైనీయుని ఉద్దేశ్యం అర్థంకాలేదు.

"నీతిలేని నాయకుల ఆజ్ఞలను పాలిస్తూ, అమాయకులను యుద్ధంలో చంపడంకన్నా వారి చేతిలో చనిపోవడమే ఉత్తమం, అనుకొనే తను ఆయుధం పట్టలేదు!

శత్రువూ తపను చంపడంలేదు!

గాయాలతో బాధపడుతున్నాడేమో?

నా పిచ్చిగాని. గాయాలు చూసుకొంటూనా, యుద్ధరంగంలో భారతీయులు! చివరి రక్తబొట్టు వున్నంత వరకూ పోరాడుతారు!

మరి శత్రువుని ఎందును విడిచిపెడ్తున్నాడు?

"అవును! భారతీయులు, చేతిక్కిన శత్రువును సైతం విడిచి పెడతారు. కరణు అన్నవాళ్ళని ఆదరిస్తారు.... అభయమిస్తారు .... నిరాయుధుడిచేసి చంపరు! ఎంత ఉదారులు!

భారతీయ సైనికుడు రైఫిల్ బుజానా వేసుకొన్నాడు.

"సైనీయునిలో ఏమిటా పరివర్తనం" అనుకుంటూ సైనికుడు ఆశ్చర్యానికి అంతులేదు.

విచిత్రంగా వుంది.

ఇద్దరూ దగ్గర పడుతున్నారు....

ఉన్నట్టుండి భారతీయుడు క్రింద పడిపోయాడు!

సైనికుడు పరుగెత్తాడు.

క్షణంలో భారతీయుని సమీపించాడు

కాళ్ళనుండి రక్తం కారుతుంది. బాధిగా వున్నాడు భారతీయుడు.

ఒకరి మొఖాలను ఒకరు చూసుకొన్నారు.

"భాయీ—భాయీ" అనుకొన్నారు.

ఏదో అనుకున్నారు!

"భాయీ — భాయీ" అంటూనే తన దేశం దురాక్రమణ గుర్తుకు వచ్చేటప్పటికి సైనీయుని హృదయం బాధతో నిండిపోయింది!

విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని విడవాడి, ఏమిటో యీ విపరీతం! దురాక్రమణ!

సైనీయ సైనికుణ్ణి చూస్తుంటే, భారతీయ సైనికునికి పొసుకుతూతి కలిగింది....

"పాపం! నాయకుల దేశులలో తోలు బొమ్మలు! అనుకొన్నాడు.

ఇద్దరి మధ్యామాటలు లేవు....ఒకరి ముఖాలను ఒకరు చూసుకొంటున్నారు ఇద్దరి వదనాల్లో బాధ!

అలికిడి అయింది. సైనికుల గుంపు వస్తున్నట్లు ఇద్దరూ లేచారు .... లేచిలో దేయుపుంది!

అంతలోనే వచ్చింది సైనిక బృందం: అది సైనీయుది!

గ్రూపు నాయకుడు ఉగ్రుడయ్యాడు!

అజ్ఞ జారిచేశాడు!కొండలలో మారుమ్రోగింది!

ప్రకృతి గర్జించింది!

కురిసింది గుళ్ళవర్షం!

కారింది రక్తం—ఇద్దరి సైనికులది!

ఆ శవాలను ప్రొక్కుకొంటూ రక్తంలో చిందులువేస్తూ వెళ్ళిపోయింది ఆ సైనిక బృందం!

మానవజాతి మనుగడ యింతేనా?

బాధగా మూల్గింది ప్రకృతి!

చిగురించిన విలువలు

(4వ పేజీ తరువాయి)

యిస్తారనీ చెప్పారు. నీ అభిప్రాయం కనుక్కోందే అమ్మ ఏమీ చెప్పలేదంది. నీ ఉత్తరం చూసుకొని ఆ అమ్మాయిర వెళ్లి చూసిరావాలని అమ్మ ఉద్దేశం. వెంటనే జవాబు వ్రాయాల్సి ది.

—చెల్లులు
నరోజ.

"ఇప్పుడు నా పెళ్లికాం తొందని వచ్చిందనీ....నా అభిప్రాయం ఏమిటో అమ్మకు తెలియదూ!....రెండు రోజుల్లో డబ్బు పంపాలి " అనుకుంటూ పత్రిక వాళ్లు రిజిస్టరు పోస్టులో పంపిన కథలు తీశాడు.

సాయంత్రం వాలుగు గంటలు కావచ్చింది. మధు పత్రికవారు పంపిన కథలు చదివి వాటికి ఏ విధంగా బొమ్మలు వేయాలో ఆలోచిస్తున్నాడు. ఇంతలో దగ్గరకు వేసివున్న తలుపును నెట్టుకొని వచ్చి గుమ్మంలో నిలబడి—"మేలకువలోనే ఉన్నారా—నిద్రపోతున్నారేమో ననుకున్నా!" అంది సీత.

ఆమెను వచ్చి కూర్చోమనే ధైర్యం మధుకు లేకపోయింది. ఎదురుగుండా, స్టూండుమీద అతను వేసిన బొమ్మ కనిపించేప్పటికి ఆమె దగ్గరకు వెళ్లి చూస్తూ నిలబడింది.

"చాలా బాగా వేశారండి!....ఆయన చెప్పే విశ్వాసమగాని నిజంగా మీరింత బాగా వేస్తారనుకోలేదు." అని సీత అభినందిస్తూంటే ఖిడియపడ్డాడు మధు ఆమెను కూర్చోమనకపోతే సభ్యతకు భంగమని పించి "కూర్చోండి" అన్నాడు.

సీత ఓ కుర్చీలో కూర్చుంటూ "ఏవో ఉత్తరాలు వచ్చినట్టున్నాయి.— మీ అమ్మగారి దగ్గరినుంచేమైనా వచ్చిందా?" అంది.

"అవునండి!....మా పెదనాన్నగారికి వత్యం పెట్టారుట—డబ్బు పంపితే వెంటనే పస్తామని వ్రాసింది మా నరోజ "

"ఉహూ!" అంది ఏదో ఆలోచిస్తున్నట్టు.

ఇంకేం మాట్లాడాలో మధుకు తోచలేదు. ఇద్దరి మధ్యా వాతావరణం చాలా గంభీరంగా ఉంది. ఏకధాటిగా ఏదో ఒకటి మాట్లాడే సీత కూడా ఎందుకో మాట్లాడలేదు. అతని వంక చూసింది ఆ చూపులో ఏ భావమూ స్ఫురించలేదు మధుకు. సీత లేచి పైట ఒకసారి తీసి దులుపుకొని మళ్లీ పర్లి "కాఫీ తెస్తానుండండి " అంటూ వెళ్లిపోయింది

"ఏమిటి ఈవిడ తత్వం?....అడబాళ్ళ మనోభావాలు తెలుసుకోడం కత్తిమీది సాములాంటిది అందుకే ఆడదాన్ని ఈశ్వరుడ్డైనా అర్థం చేసుకోలేడన్న సామెత పుట్టిందేమో!" అనుకున్నాడు మధు.

మరికొన్ని క్షణాలలో సీత కాఫీ కప్పుతో వచ్చింది ఆ సమయంలో మధు అద్దం దగ్గర నిలబడి తల దువ్వుకుంటున్నాడు. సీత అతని పక్కగా వచ్చి అంచుమీంచు జాకుతున్నట్టుగా నిలబడి "తీసుకోండి" అంటూ కప్పు దేతికందించింది

"మీకు చాలా శ్రమ యిస్తున్నాను " అన్నాడు మధు

"ఇంకెన్నాళ్లూ— మీ అమ్మగారూ నరోజా వచ్చేస్తారుగా... అప్పుడు వేనిస్తే మటుకు జాగుకాదూ!" అంది అదోలా నవ్వి.

ఆ నవ్వులో చిలిపితనమూ లేదు మాటల్లో కాస దెప్పుతున్నట్టున్నా చూపుల్లో అది కనిపించలేదు. మధుకు కాని సీత ప్రవర్తనలో ఏదో వెలితిలేలా కనిపించింది. ఇంతలో గేటు తెరుచుకొని లోపలికి వస్తూ "అక్కయ్యా— అక్కయ్యా!" అని రమ కేక వేసింది

"వస్తున్నానే!" అంటూ వెళ్లిపోయింది సీత

[ఇంకా వుంది]

టాస్: రష్యాలో ప్రధాన వార్తా సంస్థ

సోవియట్ రష్యా కంతకూ ప్రసిద్ధ వార్తాసంస్థ టాస్.

టాస్ వార్తలు ఇతర ప్రపంచవార్తా సంస్థల వార్తలతో ఇప్పుడిప్పుడు సమాన స్థాయిని అందుకొనడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. వార్తా పత్రికలు వార్తా సంస్థలమీద ఆధారపడడం వార్తా పత్రికల మీద ప్రజలు ఆధారపడడం సహజం. ఈ కారణంచేత సోవియట్ రష్యాలో వార్తలకు ప్రజలు టాస్ మీద ఆధారపడితీరాలి. వార్తలను వికృతం చేసే సంస్థ రష్యాలో మరొకటిలేదు. విన్నన్న చెప్పినదే వేదమన్నట్లు రష్యా ప్రజలకు టాస్ సంస్థ చెప్పిన వార్తలే సత్యం.

టాస్ సంస్థ 1922 ను